ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 29.01.2025 సమయం: 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీహరికోట నుంచి NVS - 02 ఉపగ్రహాన్ని భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ- ఇస్రో ఈరోజు విజయవంతంగా ప్రయోగించింది.
2. అధికారంలో ఉన్న పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అభివృద్ధిని విస్మరించిందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విమర్శించారు.
3. వేగంగా మారుతున్న వాతావరణ మార్పులను దృష్టిలో ఉంచుకుని వ్యవసాయ రంగ అభివృద్ధికి కొత్త వ్యూహాలను అనుసరించాలని కేంద్ర వ్యవసాయ పరిశోధన, విద్యా శాఖ కార్యదర్శి డాక్టర్ హిమాన్షు పాఠక్ శాస్త్రవేత్తలకు పిలుపునిచ్చారు.
4. ఆదివాసీల ఆరాధ్య దైవం నాగోబా జాతర ఆదిలాదాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్‌లో నిన్న రాత్రి ఘనంగా ప్రారంభమైంది.

---------

**ఇస్రో**

ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీహరికోట నుండి NVS - 02 ఉపగ్రహన్ని భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ, ఇస్రో ఈరోజు విజయవంతంగా ప్రయోగించింది. జియోసింక్రోనస్ ఉపగ్రహ వాహక నౌక (GSLV-F15) ఈ ఉదయం 6 గంటల 23 నిమిషాలకు NVS-02 ఉపగ్రహాన్ని కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుండి చేపట్టిన ఈ 100వ ప్రయోగంతో ఇస్రో ఒక మైలురాయిని అధిగమించింది. ఈ ప్రయోగం విజయవంతం కావడంపై ఇస్రో ఛైర్మన్ డాక్టర్ వీ నారాయణన్ సంతోషం వ్యక్తం చేశారు.

NSD

ఇస్రో-సీఎం

NVS-02 ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి తీసుకెళ్ళిన GSLV-F15 రాకెట్ 100వ ప్రయోగం విజయవంతం కావడంపై ఇస్రో బృందాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. ఈ విజయాన్ని దేశానికి గర్వకారణమైన క్షణంగా ఆయన అభివర్ణించారు. ఈ ప్రయోగం విజయవంతం కావడానికి అంకితభావంతో క్రుషి చేసిన మొత్తం శాస్త్రవేత్తల బృందాన్ని ముఖ్యమంత్రి ప్రశంసించారు

(డెస్క్)

**కోమటిరెడ్డి-గాంధీభవన్**

అధికారంలో ఉన్న పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అభివృద్ధిని పట్టించుకోలేదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విమర్శించారు. కేవలం ఎన్నికల కోసమే నల్లగొండలో ఐటీ టవర్ ను ప్రారంభించారని అన్నారు. 70 శాతం పనులు పూర్తయినా ఎస్ఎల్ బీసీని బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని అన్నారు. తెలంగాణ కోసం తన మంత్రి పదవిని కూడా త్యాగం చేసి పోరాడానని తెలిపారు. మంత్రులతో ముఖాముఖీ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఈ రోజు హైదరాబాద్ లోని పార్టీ కార్యాలయం గాంధీ భవన్ కు వచ్చిన వెంకట్ రెడ్డి విలేకరులతో మాట్లాడారు. నల్లగొండలో బీఆర్ఎస్ పార్టీ నిన్న నిర్వహించిన రైతుల సభ పూర్తిగా విఫలమైందని, ఈ సభకు కనీస స్పందన కూడా లేదని విమర్శించారు. ప్రతిపక్ష నేత చంద్రశేఖర్ రావు అసెంబ్లీకి ఎందుకు రావడం లేదని వెంకట్ రెడ్డి ప్రశ్నించారు. గద్దర్ పై కేంద్ర మంత్రి బండి సంజయ్ విమర్శలు సరికాదని వెంకట్ రెడ్డి అన్నారు.

(డెస్క్)

ICARలో మూడు అంతర్జాతీయ సదస్సులు

ప్రపంచంలో వేగంగా జరుగుతున్న వాతావరణ మార్పులను దృష్టిలో ఉంచుకుని, వ్యవసాయ రంగం అభివృద్ధికి శాస్త్ర సాంకేతిక రంగాలలో కొత్త వ్యూహాలను అనుసరించడం ప్రస్తుత అవసరమని కేంద్ర వ్యవసాయ పరిశోధన, విద్యా శాఖ కార్యదర్శి డాక్టర్ హిమాన్షు పాఠక్

అన్నారు. ఈరోజు హైదరాబాద్‌లోని ICAR- కేంద్ర వర్షాధార వ్యవసాయ పరిశోధన సంస్థ- ICAR లో వర్షాధార వ్యవసాయంపై మూడు రోజుల అంతర్జాతీయ సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 10 సంవత్సరాలలో దేశంలో వ్యవసాయ రంగంలో రికార్డు స్థాయిలో 3.7 శాతం వృద్ధి నమోదైందని తెలియజేశారు.. వ్యవసాయ రంగం వృద్ధికి కషి చేయాలని శాస్త్రవేత్తలు, ఇతర భాగస్వాములకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ICRiSAT డైరెక్టర్ జనరల్, డాక్టర్ స్టాన్‌ఫోర్డ్ బ్లేడ్, కొత్త ఢిల్లీలోని ఎన్‌ఆర్‌ఎం, ఐసిఎఆర్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎస్.కె. చౌదరి, , హైదరాబాద్ ఐసిఎఆర్-సీఆర్ఐడీఏ డైరెక్టర్ డాక్టర్ వి.కె. సింగ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

(ఎంఎస్ఎమ్)

ఆసిఫాబాద్- కలెక్టర్ పల్లే నిద్ర

ఆసిఫాబాద్ జిల్లాలోని వాంకిడి మండలం బంబారా ఆశ్రమ పాఠశాలలో జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే నిన్న రాత్రి పల్లె నిద్ర చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకోవడంతో పాటు వారి విద్యా సాధనలు పరీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించడంతోపాటు నాణ్యమైన విద్య అందించాలన్నారు. అలసత్వం వహిస్తే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటానని అన్నారు.

**(ఆసిఫాబాద్ జిల్లా పిటిసి)**

బడ్జెట్ సిరిసిల్ల

కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో వ్యక్తిగత పన్ను చెల్లింపుదారులకు కొన్ని పన్ను ఉపశమనాలు ఉండాలని కోరుకుంటున్నట్లు, రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు వంగ తిరుపతి అన్నారు.

(సౌండ్ బైట్ వంగ తిరుపతి ప్రభుత్వ ఉపాధ్యాయుడు )

(పి టి సి, రాజన్న సిరిసిల్ల జిల్లా)

గ్రేటర్ వరంగల్-కౌన్సిల్ సమావేశం

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ లో కౌన్సిల్ సమావేశం మేయర్ గుండు సుధారాణి ఆధ్యక్షత ప్రారంభమైంది. మంత్రి కొండా సురేఖ, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, ఎంపీ  కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య తదితరులు సమావేశానికి హాజరయ్యారు. 2024- 25 ఆర్థిక సంవత్సరం ముగింపు దగ్గర పడుతున్న క్రమంలో సుమారు 34.98 కోట్ల రూపాయల పనుల ప్రతిపాదనలతో కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహిస్తున్నారు.

(వరంగల్ జిల్లా పి టి సి)

సిరిసిల్ల-ఎమ్మెల్యే

రాజన్న సిరిసిల్ల జిల్లా  వేములవాడ నియోజక వర్గంలో పలు అభివృద్ధి పనులకు 15.65 కోట్ల రూపాయల ఎంఆర్ఆర్ నిధులు మంజూరు చేస్తూ పంచాయతీరాజ్ శాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేసినట్లు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వేములవాడ పట్టణ పరిధిలోని లక్ష్మీపూర్- అయ్యోరుపల్లి రోడ్డుకు కోటి రూపాయలు, కోనరావు పేట మండలంలోని మామిడిపల్లి నుంచి వేములవాడ గ్రామీణ మండలంలోని బొల్లారం రోడ్డుకు  1.05 కోట్ల రూపాయలు మంజూరైనట్లు పేర్కొ న్నారు.

(పి టి సి రాజన్న సిరిసిల్ల జిల్లా)

నాగోబా-జాతర

ఆదివాసుల ఆరాధ్య దైవం నాగోబా జాతర నిన్న రాత్రి ఆదిలాదాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్‌లోవైభవంగా ప్రారంభమైంది. ఉదయం మేస్రం బసచేసిన మర్రి చెట్లనుంచి గ్రామంలోని మురాడి ఆలయానికి చేరుకున్నారు. అనంతరం పవిత్ర గంగాజలంతో నాగోబా ఆలయానికి చేరుకొని మేస్రం వంశ పెద్దలు ప్రత్యేక పూజలు చేశారు. ఆ వంశానికి చెందిన అల్లుళ్ళు, ఆడపడుచులు వరుసగా వెళ్లి మర్రి చెట్ల వద్ద కోనేరులో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మట్టి కుండలతో కోనేరులోని పవిత్ర జలాన్ని సేకరించి ఆలయానికి తీసుకొచ్చారు. గంగాజలంతో

ఆలయాన్ని శుద్ధి చేసి నాగోబాకు అభిషేకం చేసి మహా పూజ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ గౌస్ ఆలం, ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు నాగోబా ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఫిబ్రవరి 4వ తేదీ వరకు కొనసాగే ఈ జాతరలో ముఖ్యమైన దర్బార్ కార్యక్రమం ఈ నెల 31న జరుగుతుంది.

(పిటిసి నిర్మల్ జిల్లా)

మంచిర్యాల -షెడ్యూల్ బైట్- బేటీ బచావో

మంచిర్యాల జిల్లాలో ఈ కార్యక్రమం పకడ్బందీగా అమలు చేస్తున్నట్లు జిల్లా సంక్షేమ శాఖ అధికారి రవుఫ్ ఖాన్ తెలిపారు.

(సౌండ్ బైట్ జిల్లా సంక్షేమ అధికారి .రవుఫ్ ఖాన్)

(పిటిసి, మంచిర్యాల జిల్లా)

షెడ్యూల్ బైట్ -జగిత్యాల బేటి బచావో బేటి పడావో

భారత ప్రభుత్వం బాలికల రక్షణే ధ్యేయంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భేటీ బచావో బేటి పడావో కార్యక్రమం జగిత్యాల జిల్లాలో పూర్తిస్థాయిలో అమలవుతోంది. ఈ పథకం అమలు తీరును జిల్లా సంక్షేమ శాఖ అధికారి బి. నరేష్ ఆకాశవాణితో పంచుకున్నారు.

( సౌండ్ బైట్ జిల్లా సంక్షేమ శాఖ అధికారి బి నరేష్)

(పీటీసీ, జగిత్యాల)

మంచిర్యాల జిల్లా -సాగు చట్టాలు

రైతులకు విత్తనాల కొనుగోలు పై అవగాహన ఉండాలని మంచిర్యాల జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి అర్పిత రెడ్డి అన్నారు. మంచిర్యాల జిల్లా కాశిపేట మండలంలోని ముత్తంపల్లి రైతు వేదికలో రైతులకు సాగు చట్టాలపై అవగాహన కల్పించారు. భూ చట్టాలపై రైతులు అవగాహన పెంచుకోవాలన్నారు. విత్తనాల కొనుగోలు చేసినప్పుడు తప్పనిసరిగా రసీదులు పొందితే నష్టం వాటిల్లినప్పుడు కోర్టును ఆశ్రయించవచ్చని తెలిపారు.

(పిటిసి, మంచిర్యాల జిల్లా)

సిరిసిల్ల-మాఘ అమావాస్య

మాఘ అమావాస్య సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలోని కోనరావుపేట మండలం మామిడిపల్లి శ్రీ సీతారాముల స్వామి జాతర ఈ ఉదయం ప్రారంభమైంది. మానేరు నది, మూలవాగు తీరాల్లో వేకువ జాము నుంచి భక్తులు పుణ్యస్నానాలు ఆచరించేందుకు తరలి రావడంతో మానేరు తీరం సందడిగా మారింది. జాతర సందర్భంగా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్పీ అఖిల్ మహాజీవన్ ఆధ్వర్యంలో పోలీస్ శాఖ భారీ బందోబస్తు ఏర్పాటు చేసింది.

(పిటిసి, రాజన్న సిరిసిల్ల జిల్లా)

కరీంనగర్- పోలీస్ క్రీడా పోటీలు

పోలీసులు శారీరక శ్రమ, మానసిక ఒత్తిడిని అధిగమించేందుకు క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని రాష్ట్ర ఇంటలిజెన్స్ డిజిపి బి శివదర్ రెడ్డి అన్నారు. నిన్న రాత్రి కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరేడ్ గ్రౌండ్ లో మూడవ రాష్ట్ర స్థాయి పోలీసు క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత పది సంవత్సరాల్లో తెలంగాణ రాష్ట్ర పోలీసులు జాతీయ స్థాయిలో పాల్గొని 26 బంగారు, 79 రజత, 102 కాంస్య పతకాలు సాధించారన్నారు. ఈ స్ఫూర్తిని ఇలానే కొనసాగించి మరిన్ని విజయాలు సాధించాలని కోరారు.

(పిటిసి, కరీంనగర్)